ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శుక్రవారం 22 ఆగస్టు 2025 పేజీలు : 10



### శాంతియుత వాతావరణంలో

# ఉత్సవాలు జరుపుకోవాలి

- ట్రాఫిక్ నియంత్రణ, ర్యాలీలకు అనుమతులు
- డిజి ప్లే లిమిటేషన్లు శబ్ద పరిమితులు
- నిమజ్జన ఘట్టంలో భద్రతా చర్యలు
- ఘటనలకు తావులేకుండా గట్టి బందోబస్తు
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా,
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

శాంతియుత వాతావరణం లో గణేష్ ఉత్సవాలను, మిలాద్-ఉన్ - నబి వేడుకలు ఘనంగా జరుపుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు పిలుపునిచ్చారు. ఈ నెల 27 న వినాయక చవితి పండుగ సం దర్భంగా ఉత్సవాలను శాంతి యుతంగా, గట్టి భద్రతా ఏర్పా ట్ల మధ్య నిర్వహించేందుకు గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వినాయక చవితి ఉత్సవ శాంతియుత సమన్వ య కమిటీ సమావేశం నిర్వ హించారు.

మిగతా 2లో

### మరోసారి సంచలనానికి తెరలేపిన

# ఎమ్మెల్సీ కవిత

**టీబీజీకేఎస్ సంఘం నుంచి తొలగించడం పై సింగరేణి కార్మికులకు బహిరంగ లేఖ తనపై కక్ష కట్టారంటూ ఆవేదన**



**మంచిర్యాల, 21, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) నుంచి తొలగించడం పై సింగరేణి కార్మికులకు ఎమ్మెల్సీ కవిత గురువారం బహిరంగ లేఖ రాసారు . తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం బిఆరేస్ పార్టీ కి అనుబంధ కార్మిక సంఘంగా కొనసాగుతున్నది. ఈ లేఖ ద్వారా మరోసారి సంచలనానికి తెరలేపిన కెసిఆర్ కూతురు, ఎమ్మెల్సీ కవిత మరోసారి సంచలన లేఖ ద్వారా విమర్శల బాణాన్ని వదిలారు. ...మిగతా 2లో

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పట్టభద్రుల ఎం.ఎల్.సి. సిహెచ్.అంజిరెడ్డి

**నస్పూర్,ఆగస్టు 21 ప్రజా జ్యోతి**

జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో గురువారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను నిజామాబాద్ -కరీంనగర్ -ఆదిలాబాద్- మెదక్ నియోజకవర్గం పట్టభద్రుల ఎం.ఎల్.సి. సిహెచ్.అంజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.



# విద్యారంగ అభివృద్ధితో పాటు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు

**..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

పభుత్వ పాఠశాలల ద్వారా విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం బాబా నగర్ గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల, వసతి గృహం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు



7 లో..



# 22 నుంచి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల జాతర

2 లో..

# శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి

**గణేశ్ మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలి**

**అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నెంబర్లు 8712481799 విద్యుత్ శాఖ**

**9491103108 వైద్య శాఖకాల్ చేయాలి**

**గణేష్ మండపాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**

**సమావేశంలో పలు కీలక సూ చనలు, సలహాలు**

**మండపాల అనుమతుల పై స్పష్టమైన మార్గదర్శకాలు**

**శుభ్రత, విద్యుత్ సరఫరా, తాగునీటి సదుపాయాల ఏర్పాట్లు**

**ట్రాఫిక్ నియంత్రణ, ర్యాలీలకు అనుమతులు**

**డిజిప్లే లిమిటేషన్లు శబ్ద పరి మితులు**

**నిమజ్జన ఘట్టంలో భద్రతా చర్యలు**

**అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా గట్టి బందోబస్తు**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా,**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**వినాయక చవితి ఉత్సవాలపై సమన్వయ కమిటీ సమావేశం**

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 21, (ప్రజా జ్యోతి)**

శాంతియుత వాతావరణం లో గణేష్ ఉత్సవాలను, మిలాద్- ఉన్ - నబి వేడుకలు ఘనంగా జరుపుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు పి లుపునిచ్చారు. ఈ నెల 27 న వినాయక చవితి పండుగ సం దర్భంగా ఉత్సవాలను శాంతి యుతంగా, గట్టి భద్రతా ఏర్పా ట్ల మధ్య నిర్వహించేందుకు గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వినాయక చవితి ఉత్సవ శాంతియుత సమన్వ య కమిటీ సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ రా జర్షి షా, జిల్లా పోలీస్ అధికారి (ఎస్పీ) అఖి ల్ మహాజన్ అధ్యక్షతన హిం దూ సమాజ ఉత్సవ సమితి సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మా ట్లాడుతూ ప్రజలు శాంతి యు తంగా, సామరస్యంతో ఉత్స వాలను నిర్వహించాలనీ, అధి కార యంత్రాంగం పూర్తి స్థాయి లో సమన్వయం తో పనిచేసి ప్రశాంత వాతావరణంలో వి నాయక చతుర్థి, మిలాద్- ఉ న్- నబీ వేడుకలు ఘనంగా జ రుపు కోవాలని పిలుపు నిచ్చా రు. ఈ ఉత్సవాలను పురస్క రించుకొని చేపట్టాల్సిన చర్య లు, అందుబాటులోకి తేవాల్సి న సదుపాయాల గురించి హిం దూ సమాజ సమితి ఉత్సవ కమిటీ గణేష్ మండలి ప్రతి నిధులు, శాంతి కమిటీ సభ్యు లు, ముస్లిం మత పెద్దలు, మం డపాల నిర్వాహకులు పలు ప్ర తిపాదనలు చేస్తూ తమ అభి ప్రాయాలను వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో మత సామరస్యా నికి ప్రతీకగా వేడుకలు జరిగే లా తోడ్పాటును అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఉ త్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారా లు అందిస్తామని, రోడ్ల మర మ్మతులు, శోభాయాత్రకు అ డ్డంకిగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించడం , విద్యుత్ తీగ లు, కేబుల్స్ సవరణ వంటి ప నులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరుగు తుందన్నా రు. జిల్లాలో గత 50 సంవత్స రాల నుండి శాంతియుత వా తావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని, ఈసారి కూ డా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ గణేష్ ఉత్సవాలు జరుపు కో వాలని అన్నారు. గతేడాది తరహాలోనే ఈసారి కూడా వి నాయక నిమజ్జనం, మిలాద్- ఉన్- నబీ వేడుక వెంట వెంట నే వస్తున్నాయి అని, భద్రతాప రమైన చర్యలకు జిల్లా వ్యాప్తం గా ఎక్కడ కూడా అవాంఛనీ య ఘటనలకు తావు లేకుం డా ముందస్తు జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. మం డపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరు కూడా విద్యుదాఘాతం బారిన పడకుండా అప్రమత్తం గా ఉండాలన్నారు. మండపా ల వివరాలను తెలియజేయా లని, టీమ్ ను ఏర్పాటు చేయ డం జరిగిందని తెలిపారు. ట్రా ఫిక్ కు అంతరాయం ఏర్పడ కుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మం డపాలు ప్రతిష్టించాలని సూ చించారు. మండపాల వద్ద డీ.జే సౌండ్లను నిషేదించడం జరిగిందని , మండపాల వద్ద భక్తి పాటలు, భజనలతో ఆ ధ్యాత్మిక వాతావరణం వెల్లి వి రిసేలా నిర్వాహకులు కృషి చే యాలన్నారు. అదే విధంగా మండపాల వద్ద రాత్రి సమ యంలోనూ నిర్వాహకులు త ప్పనిసరిగా బస చేయాలని సూచించారు. వినాయక నిమ జ్జనోత్సవం సందర్భంగా ప్రమా దాలు జరుగ కుండా ఉండేం దుకు విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రక్రియను ఆద్యంతం అధికా రులు పర్యవేక్షణ జరపాలని, గజ ఈతగాళ్ల ను అందుబాటు లో ఉంచుతూ క్రేన్, లైటింగ్ వ్య వస్థ, అత్యవసర వైద్యం, అం బులెన్స్, తాగునీరు, బారి కే డ్స్ , ట్రాఫిక్ క్రమబద్దీకరణ, టా యిలెట్స్, పారిశుధ్యం వంటి చ ర్యలు ప్రణాళికాబద్ధంగా చేప ట్టాలని సంబంధిత శాఖల అధి కారులను కలెక్టర్ ఆదేశించా రు. విగ్రహాల ఊరేగింపు సమ యంలో శోభాయాత్రలో పాల్గొ నే వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్త కుండా చూసుకోవాలని, నిమ జ్జన యాత్ర కొనసాగే ప్రాంతా లలో రోడ్లకు ఇరువైపులా కిం దికి వేలాడే కరెంటు తీగలు, వంగి ఉన్న చెట్ల కొమ్మలు వం టివి ఏవైనా అడ్డంకులు ఉంటే వాటిని తొలగించాలని, ప్యాచ్ వర్క్ చేపట్టి రోడ్లపై ఏర్పడిన గుంతలను మూసివేయాలని కలెక్టర్ సంబంధిత అధికారు లను ఆదేశించారు. చెరువులు, పరీవాహక ప్రాంతాల వద్ద సరి పడా సంఖ్యలో క్రేన్ లను ఏ ర్పాటు చేసి ప్రమాదాలు జరగ కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది అ ప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. గణేష్ ఉత్సవాలు సం దర్భంగా మద్యం విక్రయాలు జరుగకుండా పకడ్బందీ చర్య లు తీసుకోవాలని ఎక్సైజ్ అధి కారులకు సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతు లను నమ్మకూడదని, ఎక్కడై నా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవా లని, ప్రతి ఒక్కరు సంయమ నం పాటిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఎ స్పీ సూచించారు. సమస్యాత్మ క ప్రాంతాల వద్ద సి.సి కెమెరా లతో నిఘా ఏర్పాటు చేస్తామ ని తెలిపారు. మండపాల్లో సా నిటేషన్ జరగాలని, ప్లాస్టిక్ వా డకాన్ని నియంత్రించాలని, మట్టి విగ్రహాలను ప్రతిష్టించా లని తెలిపారు. గణేష్ మండ పాల వద్ద సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలకు ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. సామాజిక మాధ్యమాలలో చేసే పోస్టింగ్ ల పై ప్రత్యేక నిఘా ఉంచుతా మని, ప్రశాంతతకు భంగం కలి గిస్తూ అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించే వారి పట్ల కఠినం గా వ్యవహరించడం జరుగు తుందని ఎస్పీ స్పష్టం చేశారు. గణేష్ వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అందరి సమన్వ యం తో విజయవంతం చేయా లని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబ స్తు ఏర్పాటు చేయడం జరుగు తుందని తెలిపారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్ శ్యా మలా దేవి, డీఎస్పీ జీవన్ రెడ్డి, సబ్ కలెక్టర్ యువరాజ్, , ట్రైనీ కలెక్టర్ సలోని, ఆర్ డివొ స్రవం తి, జిల్లా అధికారులు, ఉత్స వ కమిటీ సభ్యులు తదితరు లు పాల్గొన్నారు.



# 22 నుంచి జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనుల జాతర

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 21, (ప్రజా జ్యోతి)**

ఇక నుండి మహాత్మాగాంధీ జా తీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల జాతర జరుగ నుందని, మహాత్మా గాంధీ జా తీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టము గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేద కూలి కు టుంబాల జీవనోపాధులను ఒ క ఆర్థక సంవత్సరములో 100 రోజుల కనీస కూలి పని కల్పిం చడానికి ఉద్దేశించబడిన ఈ కా ర్యక్రమాన్ని శుక్రవారం అట్టహా సంగా ప్రారంభించేందుకు శ్రీకా రం చుట్టనున్నారనీ జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా అన్నారు. ఈ నెల ఆగస్టు 22 శుక్రవారం ప్రతి గ్రా మ పంచాయతీ లో “పనుల జాతర 2025 కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించా ల నీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టము ద్వారా పనుల జాతర -2025” లో బాగంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మరింత అంకిత భా వంతో ప్రజలను భాగస్వామ్యం చేయడానికి గ్రామీణ ప్రాంతా లలో ప్రారంభించేందుక ౹శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కలెక్టర్ ఆ న్నారు.

# మరోసారి సంచలనానికి తెరలేపిన ఎమ్మెల్సీ కవిత

(మొదటి పేజీ తరువాయి)

ఈ లేఖ లో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కవిత పరోక్ష విమర్శలను గుప్పించారు . దాంతో కవిత కేటీఆర్ ల మధ్య కోల్డ్ వార్ మొదలైనట్లు, విభేదాలు బయటపడ్డట్లు భావిస్తున్నారు. టీబీజీకేఎస్ నుంచి గౌరవ అధ్యక్షురాలుగా తనను తొలగించడం పట్ల కినుక వహించిన ఎమ్మెల్సీ కవిత ఈ పరిణామాన్ని సవాల్ గా తీసుకున్నట్లు తెలుస్తోంది. సింగరేణిలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘంకు గౌరవ అధ్యక్షురాలు గా ఉన్న కవితను తొలగించి అధికారికంగా మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ కు కేటీఆర్ ఆదేశాలతో సంఘం కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో కవిత ఆగ్రహంగా ఉన్నారు. గురువారం నాడు ఆమె పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు లేదా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు కాకుండా సింగరేణి కార్మికులకు రాసిన బహిరంగ లేఖ మరో సంచలనంగా మారింది. ఈ పదేళ్ల కాలంలో టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలుగా ప్రతి కార్మిక కుటుంబంలో ఒక సోదరిగా మీకు సేవలందించాను. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పార్టీ ఆఫీసులో ఎన్నిక నిర్వహించడం సాంకేతికంగా తప్పా .. ఒప్పా అనే అంశాలను పక్కకు పెడితే రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగినట్లుగా తెలుస్తోందంటూ ఆమె లేఖలో పేర్కొన్నారు. కార్మిక చట్టాలకు విరుద్ధంగా, కార్మికులకు వ్యతిరేకంగా పార్టీ కార్యాలయంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఎన్నిక నిర్వహించారని మండిపడ్డారు. కేవలం రాజకీయ కారణాలతోనే ఎన్నిక జరిగిందని , కొందరు తనపై కుట్రలు చేస్తున్నారని, రాజకీయ కారణాలతోనే టీబీజీకే ఎన్నిక జరిగిందన్నారు. గతంలో కేసీఆర్ కు రాసిన లేఖలను కూడా లీక్ చేసి తనపై కుట్రలు చేశారని, పార్టీ వ్యవహారాలను ప్రశ్నిస్తే తనపై కక్ష కట్టారని, ఆ పార్టీలో ఉన్న కుట్ర దారులే నన్ను వివిధ రకాలుగా వివిధ రూపాల్లో వేధిస్తున్నారని కవిత తను రాసిన బహిరంగ లేఖలో చెప్పుకొచ్చారు. ఇటీవల తాను అమెరికా పర్యటనలో ఉండగా లేఖను బయటపెట్టారని ప్రస్తుతం కూడా తాను అమెరికాలో ఉన్నానని ,తన కుమారుడిని యూనివర్సిటీలో చేర్పించేందుకు తాను ఇక్కడికి వచ్చిన సమయంలోనే కార్మిక చట్టాలకు వివిధంగా పార్టీ ఆఫీసులో సమావేశాన్ని నిర్వహించారని, పార్టీలో జరుగుతున్న పరిణామాలు ,సంఘటనలు అన్ని గమనిస్తున్నానని అన్నారు. కార్మిక చట్టాలకు విరుద్ధంగా టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ సమావేశాన్ని ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న ప్రతి సింగరేణి కార్మిక కుటుంబం వెంట నేనున్నానని, నాపై కక్షతో పదవి నుంచి తప్పించారని అంటూ నే టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్ కు కవిత శుభాకాంక్షలు తెలిపారు .

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కష్టాన్ని తీర్చాలి

## గనుల శాఖ మంత్రి వివేక్ ను కలిసిన ఎమ్మెల్యే బొజ్జపటేల్



**ఖానాపూర్ ఆగస్టు 21( ప్రజా జ్యోతి )**

ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ ప్రాంతంలో నిర్మించబోయే ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కరువైందని ఎమ్మెల్యే బొజ్జ పటేల్ తెలంగాణ రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి వివేక్ ను కలిసి వినతించారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఇసుక అనుమతులు ఇప్పించాలని మంత్రిని కోరారు. గురువారం కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో ఇంద్రవెల్లి ,ఉట్నూర్ ప్రాంతాలలో ఇసుక లభించక లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణం జరగడం లేదన్నారు స్థానికంగా ఇసుక దిబ్బలు(క్వారీలు )లేకపోవడం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి ఇసుకను రవాణా చేయవలసి వస్తుందని దీంతో అధిక ఆర్థిక భారం పెరుగుతుందనారు. మంత్రి సహకరించి ఇసుక ఏర్పాట్లకు పూనుకోవాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కోరారు.

# దాన గుణం గొప్ప వరం:గజానంద్ నాయక్



**నార్నూర్21 ప్రజా జ్యోతి**

దాన గుణం కలిగి ఉండటం గొప్ప వరమని లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గజానంద్ నాయక్అన్నారు. బి హెచ్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గంగాపూర్ పాఠశాలలో విద్యార్థుల కొరకు బెంచీలు, కుర్చీలు, నోటు పుస్తకాలు లిగజానంద్ నాయక్ లి చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.కార్యక్రమంలో బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డీ నాయక్, బి హెచ్ ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రాథోడ్ దిగంబర్, ఎంపీడీఓ గంగసింగ్, ఎంఈవో అనిత, బీజేపీ రాష్ట్ర నాయకులు బాబూలాల్, మాజి ఎంపీటీసీ రమేష్, రామేశ్వర్, యశ్వంత్ రావ్, రాహుల్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరం మరియు వ్యాధులపై అవగాహన సదస్సు



**నార్నూర్ ఆగస్టు 19 ప్రజాజ్యోతి**

మండలం: భీంపూర్ తండా, నాగల్కొండ, గ్రామాలలో వైద్యారోగ్య శిబిరం ఏర్పాటు చేసి, అవసరమున్న వారికి పరీక్షలు చేసి మందులను పంపిణీ చేయండంతో పాటు వర్షాకాలంలో వచ్చే నీళ్ళ విరేచనాలు, టైఫాయిడ్, జ్వరాలు రాకుండా ప్రభలకుండా ఉ%శీ%డేందుకు నివారణ, నియంత్రణ చర్యలను ప్రజలకు తెలియపరచడమైనదని, భీంపూర్ మండల వైద్యాధికారి జితేంద్ర రెడ్డి తెలిపారు ఈకార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తీర్ణాధికారి తులసి దాస్, , పర్యవేక్షకులు చౌహన్ చరణ్ దాస్ ఏఎన్ఎం శ్యామక, , ఆరోగ్య కార్యకర్తలు జవహర్, గోకుల్,గ్రామాల ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతియుతంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలి

### ఉత్సవాల సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

### శానిటేషన్, లైటింగ్, త్రాగునీటి సౌకర్యాలు మరియు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 21,( ప్రజాజ్యోతి ).**

నిర్మల్ పట్టణంలో గణేష్ విగ్రహ ప్రతిష్టాపన, నిమజ్జన ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేలా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. గురువారం ఏఎస్పీ రాజేష్ మీనాతో కలిసి ఆయన పట్టణంలోని బుధవారపేట్ నం.01 గణేష్ మండపం నుండి ఓల్డ్ బస్టాండ్,



బాగులవాడ చౌక్ (ఎంఎల్ఏ క్యాంపు ఆఫీస్), గుల్జార్ మార్కెట్, గాంధీ చౌక్ మార్గంగా బంగల్‌పేట్ చెరువు నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రదేశంలో శానిటేషన్, లైటింగ్, త్రాగునీటి సౌకర్యాలు, భద్రతా చర్యలు పటిష్టంగా చేపట్టాలని సూచించారు. పోలీసు, మున్సిపల్, విద్యుత్, ఆరోగ్య విభాగాలు సమన్వయంతో ప్రత్యేక బృందాలను నియమించాలన్నారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేం దుకు సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉంటాయని, ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించి, సహకరించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకల్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్ రాజు, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, మున్సిపల్ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.



# రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చూడాలి

అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్.

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 21 ,( ప్రజాజ్యోతి ).

రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తెలిపారు. గురువారం నిర్మల్ మండలంలోని చిట్యాల గ్రామంలో అభయ కృషి ఎరువులు, విత్తనాల దుకాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎరువుల కొరత లేదని, యూరియా, డీఏపీ సహా అవసరమైన ఎరువులు సరిపడా స్టాక్‌లో ఉన్నాయని వెల్లడించారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు మాత్రమే ఎరువులను వినియోగించాలని సూచించారు. ప్రతి షాపులో ఎరువుల రేటు చార్ట్ తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. ఎరువుల సరఫరాలో ఎటువంటి అవకతవకలు చోటుచేసుకోకుండా పర్యవేక్షణ నిరంతరం కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# గిరిజనులకు విద్య, వైద్యం, మౌలిక ఆర్థిక సదుపాయాలు అందించడమే కర్మయోగి అభియాన్ ఉద్దేశ్యం

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 21 ,( ప్రజాజ్యోతి ).**

జిల్లాలో గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన ఆది కర్మయోగి అభియాన్ కింద ప్రత్యేక చర్యలు అమలు చేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ వెల్లడించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో ఆది కర్మయోగి అభియాన్ పథకం అమలుపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజన జనాభాకు విద్య, వైద్యం, మౌలిక ఆర్థిక సదుపాయాలు అందించడంతో పాటు, గ్రామ స్థాయిలో పాలనను బలోపేతం చేయడం అభియాన్ ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా గిరిజనులు వెనుకబడి ఉన్న పరిస్థితుల్లో వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ప్రతీ ప్రభుత్వ పథకం ప్రతి అర్హుడి వరకు చేరేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాల ద్వారా చైతన్యం తీసుకురావాలన్నారు. 18 లైన్ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఇప్పటికే నిర్మల్ జిల్లాకు చెందిన 7 మంది మాస్టర్ ట్రైనర్లు హైదరాబాద్‌లో ప్రత్యేక శిక్షణ పొందినట్లు తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా విద్యాధికారి పి.రామారావ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా మత్స్యశాఖ అధికారి జి. రాజ నర్సయ్య, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, పశుసంవర్ధక శాఖ అధికారి రాజేశ్వర్, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి సందీప్, వైద్య శాఖ అధికారులు సౌమ్య, లీడ్ బ్యాంకు మేనేజర్ రాంగోపాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# చెల్లెల్ని కిడ్నాప్ చేసిన అక్క

**ప్రేమ వివాహం చేసుకున్న చెల్లె లు, ఓర్వలేక కిడ్నాప్ చేసి భా ర్యా భర్తలను విడదీసే ప్రయ త్నం చేసిన అక్క**

**భర్త ఫిర్యాదుతో అక్క చెల్లెలు తల్లి పై కిడ్నాప్ కేసు నమోదు**

**సోషల్ మీడియాలో పోలీసుల పై దుష్ప్రచారం చేస్తే చట్ట పర మైన చర్యలు**

**పోలీసు వ్యవస్థ మహిళల పట్ల గౌరవంగా వ్యవహరిస్తుంది**

**ఆదిలాబాద్ టు టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ లో బాధితుడు ఫిర్యాదు మేరకు ఆరుగురిపై కిడ్నాప్ కేసు నమోదు**

**బాధితురాలిని సురక్షితంగా కాపాడిన పోలీస్,**

**ఇష్టపూర్వకంగా భర్త వద్దకు వెల్లిన బాధితురాలు**

**టూ టౌన్ ఇన్స్ పెక్టర్ కె.నాగ రాజు**

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 21, (ప్రజా జ్యోతి)**

ప్రేమ వివాహం చేసుకున్న చెల్లె లు ను ఓర్వలేక కిడ్నాప్ చేసి భార్యాభర్తలను విడదీసే ప్రయ త్నంచేసిన అక్క, చెల్లెలు తల్లి పై కిడ్నాప్ కేసు నమోదు చేసి నట్లు అదిలాబాద్ టూ టౌన్ ఇ న్స్పెక్టర్ కె నాగరాజు తెలిపా రు. ఈ ఘటనపై సోషల్ మీడి యాలో పోలీసులపై దృశ్రప్రచా రం చేస్తే చట్టబడమైన చర్యలు తీసుకుంటామని ఆయన హె చ్చరించారు. పోలీసు వ్యవస్థ మహిళల పట్ల గౌరవంగా వ్యవ హరిస్తుందని, బాధితురాలు ను సురక్షితంగా పోలీసులు కా పాడగలిగారని, తిరిగి బాధితు రాలు ఇష్ట పూర్వకంగానే బర్త వద్దకు తిరిగి వెల్లిందని తెలిపా రు. తలమడుగు మండలం కు చెందిన భగత్ విజయ (25), కిన్వట్ కు చెందిన ప్రతిన్ ము కింద కనిండే, తలమడుగు కు చెందిన భగత్ సునంద (48) భగత్ ప్రగతి (20), మైనర్ బా లుడు, తాంసి కి చెందినషబీర్, లపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.




ఫిర్యాదుదారుడు అలుగుంటి శ్రీనివాస్ గత 7 న రాత్రి 7:30 గంటలకు తన భా ర్య అయిన భగత్ మనీషాను, తన అక్క ప్రధాన నిందితు రా లు విజయ, తల్లి సునంద, చె ల్లెలు ప్రగతి, మరి ఒక ఇద్దరు వ్యక్తులు వచ్చి కిడ్నాప్ చేసితీ సుకువెల్లారని, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చే యగా, కేసు నమోదు చేసి ద ర్యాప్తు జరిపిన రెండో పట్టణ సీ ఐ కె నాగరాజు బాధితురాలిని అన్వేషించి కిన్వట్ లో గుర్తించి తీసుకువచ్చి విచారించగా తన ను బలవంతంగా తన కుటుం బ సభ్యులు కిడ్నాప్ చేసి వెల్లా రని చెప్పారన్నారు. తదుపరి మేజర్ అయినటువంటి భగత్ మనిషాను తన భర్త శ్రీనివాస్ క లిసి సంజయ్ నగర్ లో ఇది వ రకే నివసించడంతో, బాధి తు రాలు ఇష్టపూర్వకంగా భర్తతో వెళ్లిపోయింది. ఈ కారణంతో చెల్లెలికి పెళ్లి అయి అక్కకు కా లేదని అక్క ఇష్ట పూర్వకంగా పెళ్లి జరగలేదని కక్ష సాధింపు చర్యలో భాగంగా భార్యాభర్త లను విడగొట్టే ప్రయత్నం చేసిం ది. తదుపరి రెండవ పట్టణ పో లీస్ స్టేషన్ సిబ్బంది విచారణ కు సైతం సహకరించక, సోషల్ మీడియాలో పోలీసులపై దు ష్ప్రచారం చేస్తూ, అసత్య ఆ రోపణలను చేసిందని టూ టౌ న్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు. సోషల్ మీడియా లో పోలీసుల పై దుష్ప్రచారం చేసిన వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసు కోబడతాయనిహెచ్చరించారు. జిల్లా పోలీసులు మహిళల ప ట్ల గౌరవంగా వ్యవహరిస్తూ,బా ధితులకు సత్వర న్యాయంఅం దించే విధంగా కృషి చేస్తున్నద ని, కిడ్నాప్ కేసులో ప్రధాన నిం దితురాలైన వ్యక్తి మాటలను, దుష్ప్రచారం చేసినా ప్రజలు నమ్మబోరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎ స్ ఐ వి.విష్ణు ప్రకాష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 27ననే వినాయక చతుర్థి పండుగ

**వినాయక నిమజ్జనం సెప్టెంబర్ 6 ,( అనంతచతుర్దశి ) రోజుననే చేయాలి**

**సెప్టెంబర్ 7,ఆదివారం**

**రాత్రి సంపూర్ణ చంద్ర గ్రహణం**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 21, (5 ప్రజాజ్యోతి ).**





ఈనెల 27న వినాయక చవితి పండుగను జరుపుకోవాలని స్థానిక జ్యోతిష్యులు పురోహితులు ఇందుర్తి ఆచార్య కళ్యాణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24 నుండి భాద్రపద మాసం ప్రారంభమవుతుందని అయితే 27న భాద్రపద శుద్ధ చవితి తిథి వస్తుందని కావున 27వ తేదీన వినాయక చవితి పండుగను ఆచరించాలని ఆచార్య కళ్యాణ్ తెలిపారు అయితే ఆరోజు ఉదయం మధ్యాహ్నం రెండు గంటల వరకు చవితి తిథి ఉంటుంది అయినా ఉదయం సూర్యోదయ కాలానికి ఉన్నతిథి రోజు మొత్తానికి వర్తిస్తుందని కావున ఆ రోజున సాయంత్రం వరకు ఎప్పుడైనా వినాయకుడిని ప్రతిష్టించుకోవచ్చని ఆయన తెలిపారు. అంతేకాకుండా నిమజ్జన విషయానికి వస్తే ఈ సంవత్సరం భాద్రపద మాసంలో పౌర్ణమి రోజున సెప్టెంబర్ 7,ఆదివారంనాడు సంపూర్ణ చంద్రగ్రహణం ఉన్నందున వినాయక నిమజ్జనాన్ని సెప్టెంబర్ 6 ,శనివారం రోజున అనంత చతుర్దశి అవుతుందని కావున సెప్టెంబర్ 6 ,శనివారం రోజుననే నిమజ్జనం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ నిమజ్జనం 7ఆదివారం రోజున మధ్యాహ్నం 1గంటల వరకు ఎట్టిపరిస్థితుల్లోనైనా పూర్తిచేసుకోవాలని ఆయన అన్నారు. ఎందుకంటే చంద్ర గ్రహణ వేద మద్యాహ్నం 1గంటలకు ప్రారంభమవుతుందనీ అందుచేతనే మద్యాహ్నం 1గంటలవరకు నిమజ్జనం పూర్తిచేయాలని ఆచార్య కళ్యాణ్ వివరించారు.



# గణపతి ఉత్సవాల లో డీజే లు నిషేధం

**మహారాష్ట్ర నుండి తీసుకు వ చ్చి డీజేలు ఉపయోగిస్తే కేసు లు**

**నిబంధనలు అతిక్రమించిన డీ జే లు సీజ్ చేసి, యజ మాను లపై క్రిమినల్ కేసులు నమోదు**

**గణపతి మండపాలకు రిజిస్ట్రే షన్ తప్పనిసరి**

**మండపం వద్ద సౌండ్ బాక్స్ లకు, మైక్ సెట్ లకు డిఎస్పి అనుమతి తప్పనిసరి**

**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 21, (ప్రజా జ్యోతి)**

గణపతి నవరాత్రి ఉత్సవాల ను ఆదిలాబాద్ జిల్లాలో ప్రశాం త వాతావరణంలో నిర్వహించ డానికి జిల్లా పోలీసు యంత్రాం గం పూర్తి ఏర్పాట్లను చేస్తుంద ని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీ వన్ రెడ్డి తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ఉండడానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తం గా డీజేలకు అనుమతులు లే వని, డీజేలను పూర్తిగా నిషేధి స్తున్నట్లు తెలిపారు. ముఖ్యం గా గణపతి నవరాత్రి ఉత్సవా లలో మండపాల వద్ద ఉప యోగించే సౌండ్ బాక్సులకు, మైక్ సెట్ లకు డీఎస్పీ కార్యాల యం నుండి అనుమతులను పొందాలని సూచించారు. ప్రజ లకు అసౌకర్యం కలగకుండా న వరాత్రి ఉత్సవాలలో డీజేలకు అనుమతులు ఉండవని, మ హారాష్ట్ర నుండి డీజే లను తీ సుకువచ్చి అద్దెకు ఇచ్చే యజ మానుల పట్ల కఠినంగా వ్యవ హరించడం జరుగుతుందని, డీజే లను సీజ్ చేసి, యజమా నులపై క్రిమినల్ కేసులు నమో దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా యువత నియమ నిబంధనల ను అతిక్రమించకుండా నవరా త్రి ఉత్సవాలను భక్తి భావనతో శ్రద్ధగా ఘనంగా నిర్వహించుకో వాలని సూచించారు. ప్రతి ఒ క్క గణపతి మండపానికి పోలీ సు ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేష న్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ లో గణపతి ఏర్పా టు, నిమజ్జనం తేదీలు, నిమజ్జ న దారి, నిర్వాహక కమిటీ స భ్యులు, వాలంటీర్లు, వాహనం, గణపతి, మండపం ఎత్తు, వం టి వాటి వివరాలను నమోదు చేసి అనుమతులను పొందాల ని సూచించారు. పోలీసు వారి తో సత్సంబంధాలను కొనసాగి స్తూ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని, అసాం ఘిక కార్యకలాపాలకు దూరం గా ఉండాలని సూచించారు. మహారాష్ట్ర సరిహద్దుతో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు డీజే లను అనధికారికంగా మ హారాష్ట్ర నుండి తీసుకువచ్చిన వారి డీజే సీజ్ చేయ బడతా యని తెలిపారు. గణపతి ఉ త్సవ కమిటీ సభ్యులు అనవ సరంగా డీజే లకు డబ్బులు వృ ధా చేసుకోకూడదని సూచిం చారు. సౌండ్, మైక్ లకు పోలీ సు అనుమతులు తీసుకున్న త ర్వాతనే అడ్వాన్స్ రూపం లో డబ్బులు చెల్లించాలని తె లిపారు.



# విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

**-అదిలాబాద్ జిల్లా యూనివర్సిటీ సాధన సమితి**





**బోథ్ ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)**

అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఉమెన్స్ ఆర్ట్స్ కళాశాలలో గురువారం యూనివర్సిటీ ఆవశ్యకత గూర్చి విశ్వవిద్యాలయ సాధన సమితి సభ్యులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ ఈ ప్రాంతం దశాబ్దాలుగా ఉన్నత విద్యాపరంగా వెనుకబాటుగానే ఉన్నదని ఆవేదనను వ్యక్తం చేశారు. అదిలాబాద్ జిల్లా ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. విద్యా కేంద్రంగా ఈ ప్రాంతం మారడంతో ఉన్నత విద్యతోపాటుగా అపార ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుపడుతుందని తెలియజేశారు. విద్యనే అన్ని సమస్యలకు పరిష్కారంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉదారి నారాయణ, సుహాసిని రెడ్డి, తొగరి భాస్కర్, కళాశాల ప్రిన్సిపల్, దాసరి పురుషోత్తం, షేక్ అలీ, విద్యార్థులు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# కళ్లారా కొడుకు నిద్రపోతే నిద్రమేలుకువా రాకముందే పాటు పొట్టన పెట్టుకుంది

**నిద్రిస్తున్న బాలుడిని పాము కాటేసింది: బాలుడు మృతి**

**ఆసిఫాబాద్, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి)**

నిద్రిస్తున్న బాలుడిని పాముకాటు వేయడంతో బాలుడు మృతి చెందిన ఘటన కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేటలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం జిల్లాలోని పెంచికలపేట మండలం ఎల్లూరు గ్రామానికి చెందిన కొడుప నవదీప్ (11) అనే విద్యార్థి బాలుడిని రాత్రి ఇంట్లో బాలుడు నిద్రిస్తున్న తరుణంలో ఒక్కసారిగా పాము కాటు వేసింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన కాగజ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి ప్రథమ చికిత్స కోసం తరలించినట్లు తెలిపారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసమని మంచిర్యాల ఆస్పత్రికి తరలించే క్రమంలో బాలుడు పాము కాటు విషం విషమించడంతో మృతి చెందారన్నారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు



అలుముకున్నాయి. బాలుడు మృతితో తల్లిదండ్రుల రోధనలు మిన్నంటాయి. కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. కళ్లారా కొడుకు నిద్రపోతే నిద్రమేలుకువా రాకముందే పాటు పొట్టన పెట్టుకుందని కుటుంబ సభ్యులు రోధించారు. కుటుంబ సభ్యుల రోధనలు స్థానికులను, పలువురిని కన్నీళ్లు పెట్టించాయి.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లను పర్యవేక్షించాలి

## మంచిర్యాల నగర పాలక సంస్థ కమిషనర్ కే సంపత్

**మంచిర్యాల, 21, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లను పర్యవేక్షించాలని మంచిర్యాల నగర పాలక సంస్థ కమిషనర్ కే సంపత్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి " ఒక మార్పు అభివృద్ధికి మలుపు " అనే నినాదంతో వందరోజుల కార్యాచరణ ప్రణాళిక అనగా 100 డేస్ యాక్షన్ ప్లాన్ మంచిర్యాల నగరపాలక సంస్థలో కొనసాగుతున్నది. అందులో భాగంగా ఈ 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని పురస్కరించు కొని నగర పాలక సంస్థ కమిషనర్ కే సంపత్ ఆదేశాల మేరకు గురువారం వనమోత్స వ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరపాలక




సంస్థలోని అన్నిడివిజన్ లలో ఇంటింటి కి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో నగరపాల క సంస్థ అసిస్టెంట్ కమిషనర్ బి రాజ మనోహర్, మేనేజర్ కరుణాకర్, శానిటరీ సూపర్వైజర్ లింగాల కుమారస్వామి, సానిటరీ ఇన్స్పెక్టర్ ఎం వైకుంఠం, రెవెన్యూ అధికారి శ్రీనివాసరెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ప్రశాంత్, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ ఎం శివరామకృష్ణ ,మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై పశువులు- వాహనదారులకు ఇబ్బందులు.

**జన్నారం,ఆగస్టు21(ప్రజాజ్యోతి)**

జన్నారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై పశువులు విచ్చలవిడిగా సంతరించడం వలన వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు గురవుతున్నారని ప్రమాదాలకు గురవుతున్నారని కావున తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ దాసరి గణేష్ మరియు ఎన్ ఎస్ యు ఐ మండల ప్రెసిడెంట్ సాయి నాయక్ ఆధ్వర్యంలో గురువారం రోజున ఎస్సై గొల్లపల్లి అనూష కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దాసరి గణేష్ మాట్లాడుతూ ఆవు లు, ఎద్దులను యజమానులు పట్టించుకోవడం లేదు. వీటిని వదిలేస్తుండటంతో అవి రోడ్లపై తిష్టవేస్తున్నాయి. మండల కేంద్రంలో రహదారిపై దాదాపు 50 కిపైగానే పశువులు సంచరిస్తున్నాయి. దీంతో రోడ్డుపై నడవాలంటేనే పాదాచారులు, వాహనదారులు ఆందోళనకు గురవుతున్నారు. గతంలో కొన్ని ప్రమాదాలు కూడా జరిగాయని అన్నారు. కావున ఇట్టి విషయంపై తగు చర్యలు తీసుకోవాలని



కోరారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో ప్రధాన అర్హదారులపై విచ్చలవిడిగా కోతులు కూడా సంచరిస్తున్నాయని ఈ సమస్య పైన కూడా త్వరలోనే ఆటవిశాఖ ఎఫ్.డి.ఓ కి వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినీత్, రఘు, రాకేష్ ,సుమిత్, సాయి రెడ్డి, బన్నీ, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# పొలాలకు పోయే మార్గాన్ని బాగుచేయండి: రైతులు

**ఆసిఫాబాద్,ఆగస్టు 21 (ప్రజాజ్యోతి)**

పొలాలకు పోయే మార్గాన్ని బాగుచేయాలని,వాంకిడి మండలంలోని సరండి గ్రామానికి చెందిన రైతులు కోరుతున్నారు. ప్రతినిత్యం పోయే పొలాల మార్గం చెడిపోయిందని, వాపోయారు. కురిసిన వర్షాలకు మార్గం అంతా బురదమయమై, ప్రమాదకరంగా మారిందన్నారు. మోకాళ్ళ వరకు బురద ఉందని, అంటుతుందని తెలిపారు. కుటుంబ సభ్యులతో ఇంట్లో ఆడించే వారు లేక చిన్న చిన్న పిల్లలను ఎత్తుకుని,నడిపిస్తూ పోతుంటే నరక ప్రాయముగా చేను పొలాల మార్గాలు ఉన్నాయన్నారు. బురదలో పొలాలకు పోయే మార్గం లేక నానా తంటాలు పడుతున్నామని రైతులు చెబుతున్నారు. ఒక్కోసారి బురదలో ఎడ్ల బండ్లు అదుపుతప్పి బోల్తా



పడిపోతున్నాయన్నారు. దీంతో ప్రమాదాలు జరగకుండా బిక్కుబిక్కుమంటూ పొలాలకు పోవాల్సి వస్తుందన్నారు. అధికారులు స్పందించి స్థానిక పంచాయతీ అధికారులకు అదేశాలిచ్చి, ఇసుక,మొరం వేయించి బాగుచేయాలని కోరారు. రైతులు బాగుంటేనే పంటలను పండిస్తారని ఆ రైతులే లేకపోతే పంటలు పండించే వారుండరని రైతుల పొలాల మార్గాలను బాగు చేయాల్సిందిగా బాధ్యత ఎంతైనా అవసరం లేకపోలేదని రైతు ప్రేమికులు అభిప్రాయ పడుతున్నారు.



## క్షణం తీరికలేదు, గవ్వా ఆదాయం లేదు

### డిపిఎం నరేందర్ కి సీఐటీయూ వినతి



ఆసిఫాబాద్, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి)

ఐకెపివిఓఏ లకు అధిక పనిభారం తగ్గించాలని, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ కోరారు. డిపిఎం నరేందర్ కి సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి సమర్పించారు. క్షణం తిరికలేదు, గవ్వా ఆదాయం లేదని అన్నారు. ఆయన మాట్లాడుతూ.. ఐకెపి వెలుగులో క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న గ్రామ సమైక్య సంఘం అసిస్టెంట్లు తెలంగాణ ఎస్ఈఆర్పి సంస్థ మొత్తం 67 రకాల పనులు చెపించుకుంటున్నారన్నారు. ఎస్‌ఎచ్జి ఫార్మేషన్ నుంచి మొదలుకొని సంస్థ పనులు, ప్రభుత్వ పథకాల పనులతో పాటుగా విద్యసంస్థలు స్కూల్ యూనిఫాం, ఉల్లాస్,తో సహా అదనంగా పనులు అప్పజెప్పి ఆన్లైన్, ఆఫ్లైన్ పనులు అన్ని తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నాయన్నారు.అతి తక్కువ వేతనంతో పని చేస్తున్నారని తెలిపారు. ఉద్యోగ భద్రత లేదు, సమస్యలు వస్తే పట్టించుకునే నాధుడే లేదని ఆరోపించారు. విద్య బోధన ట్రైనింగ్ పేరుతో ఇబ్బంది పెట్టే నిర్ణయం వెనక్కి తీసుకోవాలన్నారు. లేనిడలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో విఓఏల సంఘం జిల్లా అధ్యక్షుడు బుద్ధ సుదర్శన్, వినోద్ శ్రీధర్ జుగదిరావ్, జవంత్ రావు, సరిత శారద.తదితరులున్నారు.

## ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి.. తాండూర్ సీఐ దేవయ్య

తాండూర్ ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)

భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్‌లైన్ నమోదు విధానంతెలంగాణ రాష్ట్ర పోలీసుల వెబ్‌సైట్‌లో గణేష్ విగ్రహాల



ఏర్పాటు, ఊరేగింపులకు అనుమతి కోసం తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్ ద్వారా సేకరించిన సమాచారం కేవలం మండపం నిర్వహణ, భద్రతా ఏర్పాట్ల కొరకు మాత్రమే. ఈ సమాచారం ద్వారా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసు శాఖకు సులువుగా ఉంటుంది. పోలీస్ శాఖ ఆన్‌లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేస్తుంది, అనుమతి పొందిన తర్వాతే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేస్తున్నాము. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయు విధానం:%పైన ఇచ్చిన లింక్‌ను క్లిక్ చేసి, అందులో ఈ క్రింది వివరాలను పూర్తిగా నమోదు చేయాలి:ఈ కార్యక్రమంలో యస్ఐ కిరణ్ కుమార్ తాండూర్ పీఎస్, %వీణూ% శ్రీనివాస్, %బాజు% జాన్ విద్యుత్ శాఖ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఈనెల 30న శ్రీశ్రీశ్రీ పరమహంస సద్గురు పూలాజీ బాబా 101వ జయంతి మహోత్సవం

### శ్రీశ్రీశ్రీ పరమహంస సద్గురు పూలాజీ బాబా 101వ జయంతి మహోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ

ఆసిఫాబాద్, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి)

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రేతో కలిసి, ఎమ్మెల్యే కోవాలక్ష్మి ఈనెల ఆగస్టు 30న జరగనున్న శ్రీశ్రీశ్రీ పరమహంస సద్గురు పూలాజీ



బాబా 101వ జయంతి మహోత్సవ పోస్టర్లని ఆవిష్కరించారు. ఈ జయంతి మహోత్సవం పట్నాపూర్ గ్రామం, జైనూర్ మండలంలోని శ్రీశ్రీశ్రీ పరమహంస సద్గురు పూలాజీబాబా సిద్ధమహా యోగ పీఠ ధర్మ సేవ సమితి ప్రాంగణంలో అత్యంత అంగరంగ వైభవంగా ఘనంగా వైభోత్సవంగా జరుగుతుందని తెలిపారు.భక్తులు తండోపతండాలుగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పులజీ బాబా సంస్థాన అధ్యక్షుడు ఇంగ్లే కేశవ్ దాదా,ఆంధ్ ఆదివాసి సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కూడే కైలాష్, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు నారాయణ, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు ముకాడే విష్ణు, అనారపల్లి మాజీ సర్పంచ్, పాట్నాపూర్ పటేల్, గిరే సుదం, శ్రీధర్, వినోద్ ఇతరులు పాల్గొన్నారు.

## మానవసేవే మాధవసేవ అభాగ్యులకు అండగా ఆలయ ఫౌండేషన్



తాండూర్ ఆగస్టు 21 ప్రజా జ్యోతి

రెబ్బెన : పేద కుటుంబాలలోని అభాగ్యులకు ఆలయ ఫౌండేషన్ అండగా నిలుస్తుందని ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ పేర్కొన్నారు. రెబ్బెన మండలం దేవుల గూడా గ్రామానికి చెందిన మోడీ నరసింహారావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం ఆలయ ఫౌండేషన్ దృష్టికి రావడంతో అతనికి అవసరమైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి పండ్ల నరహరి (ఐ ఎ ఎస్) చొరవతో ఇలాంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు. ఎలాంటి అవసరం ఉన్న ఫౌండేషన్ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సభ్యులు వొడ్డేపల్లి శ్రీపతి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వనపర్తి వినయ్ కుమార్ ఉన్నారు.

## సింగరేణి గిరిజన ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం ..మంత్రి సీతక్క



జైపూర్, ఆగస్టు 21: (ప్రజా జ్యోతి)

సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ కమిటీ కొత్తగా ఎన్నికైన సభ్యులు మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు. హైదరాబాద్ ప్రజాభవన్‌లో సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు ధరావత్ పంతుల, జనరల్ సెక్రటరీ భూక్య నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ మంత్రి దనసరి సీతక్క, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యలను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.కమిటీ సభ్యులు మాట్లాడుతూ సింగరేణిలో గిరిజన ఉద్యోగుల సమస్యలు ఇంకా పెండింగ్లో ఉన్నాయని, ముఖ్యంగా క్లస్టర్, ఇంటర్ క్లస్టర్ ప్రమోషన్లలో అన్యాయం జరుగుతోందని, అలాగే రోస్టర్ రిజిస్టర్ వెరిఫికేషన్, ప్రమోషన్ పాలసీకి సంబంధించిన అంశాలు త్వరితగతిన పరిష్కారం కావాలని కోరారు. అదేవిధంగా సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘానికి సీతక్కను గౌరవ అధ్యక్షురాలిగా ఉండమని అభ్యర్థించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముందుగా కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు. మీ సమస్యలు సమగ్రంగా డాక్యుమెంటరీ రూపంలో అందిస్తే ప్రత్యేకంగా ఒక సమావేశం ఏర్పాటు చేసి అన్ని అంశాలపై పరిష్కారం చూపేలా చూస్తాం. గిరిజన ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం అండగా ఉంటుంది అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చీఫ్ లైజాన్ ఆఫీసర్ వీసం కృష్ణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ దశరథ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మోకాళ్ళ తిరుమల్ రావు, జిఎం (సివిల్) వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నగర్ కాలనీ లో లోపించిన పారిశుద్ధ్య నిర్వహణ

మంచిర్యాల, 21, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):

మంచిర్యాల జిల్లా కేంద్రం లోని 28 వ వార్డు లక్ష్మి నగర్ కాలనీ లో రోడ్ నెంబర్ 5 లో పారిశుద్ధ నిర్వహణను స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం , సీనియర్ సిటిజెన్ అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య అన్నారు . ఎక్కడ వేసిన చెత్త అక్కడనే ఉండటం తో దోమలు వృద్ధి చెంది విష జ్వరాల బారిన ప్రజలు పడుతున్నరని, దీనికి తోడు పందుల బెడద కూడా ఎక్కువగానే వుందని లక్ష్మి నగర్ కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారని, ఇకనైనా ప్రజల ఇబ్బందులను దృష్టి లో పెట్టుకుని స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్థానిక ప్రజ ప్రతినిధులు కాలనీ లో పేరుకు పోయిన చెత్త చెదరాన్ని వెంటనే తొలగించి పందుల, కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలని కోరారు.





# విద్యారంగ అభివృద్ధితో పాటు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు

## ..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధిఆగస్టు 21 ప్రజా జ్యోతి:**

ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం బాబా నగర్ గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల, వసతి గృహం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించి, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గడ్ పూర్ గ్రామంలోని పల్లె దవాఖానాను సందర్శించి మందుల నిల్వలు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వైద్యులు, సిబ్బంది వృద్ధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో మాత్రమే ఇల్లు నిర్మించుకునేలా వారికి అవగాహన కల్పించాలని, నిర్మాణ పనులు చేపట్టి త్వరగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. చిన్న గోపాలపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్య బోధనతో పాటు విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ర్యాలీ గ్రామంలోని ఎస్.సి. కాలనీలో జ్వరం బారిన పడిన 10 మంది నివాసం ప్రాంతాలను హౌసింగ్ పి.డి. బన్సీలాల్ తో కలిసి పరిశీలించి పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, నీటిని కాచి చల్లార్చి వడపోసి త్రాగే విధంగా ప్రజలకు వివరించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని తెలిపారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ కే -7 గని క్లరికల్ సమస్యలను పరిష్కరించాలి



**మంచిర్యాల, 21, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని ఆర్ కే -7 గని క్లరికల్ సమస్యలపై, గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో క్లరికల్ సబ్ కమిటీ తరఫున గని మేనేజర్ కు సమస్యల సాధన కోసం గురువారం మెమోరాండం ఇచ్చారు . ఫర్నిచర్, కంప్యూటర్లు, ప్రింటర్లు సమస్య ఎక్కువగా ఉన్నందున క్లరికల్ సిబ్బంది పనిచేయడానికి ఇబ్బందిగా ఉందని కావున వాటిని సమకూర్చాలని , అదేవిధంగా ఆర్కే సెవెన్ గనిలో క్లరికల్ సిబ్బంది కొరత ఎక్కువగా ఉన్నందున క్లరికల్ సిబ్బందిని తగినంత నియమించి కొరత తీర్చాలని కోతూతా మెమోరాండం ఇవ్వడం జరిగిందని నాయకులు తెలిపారు .ఈ కార్యక్రమంలోముఖ్యఅతిథిగా బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, జిఎం కమిటీ చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య , ఆర్కే సెవెన్ ఫిట్ సెక్రటరీ సారయ్య ,ఏరియా స్టోర్ ఫిట్ సెక్రటరీ కుమారస్వామి, ఇంటర్నల్ ఆడిట్ ఫిట్ సెక్రటరీ రాజు , రాజశేఖర్ , నజీర్ , జిల్లాల రవి, సునీల్ , గాద నవీన్, రామ్ చందర్ , వరలక్ష్మి, క్లరికల్ సిబ్బంది పాల్గొని మెమోర%శీ%డం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .

# నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 21 ప్రజా జ్యోతి**

ప్రభుత్వం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట లో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం



హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించేందుకు వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసేందుకు 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనూష సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# శివకేశవాలయంలో అన్నదానం....

**వాంకిడి,ఆగస్టు 21(ప్రజాజ్యోతి )**

వాంకిడి మండల కేంద్రంలోని శివకేశవాలయంలో శ్రావణమాస చివరి గురువారం సందర్భంగా గ్రామస్తులచే మా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు, ఇట్టి కార్యక్రమానికి మండలంలోని భక్తులు ఉదయం నుండే ఆలయానికి చేరుకొని మా అన్న దాన ప్రసాదాన్ని స్వీకరించారు, గురువారం రోజు వారసంత కావడంతో వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు కూడా అన్న ప్రసాదాన్ని స్వీకరించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గాదె ప్రవీణ్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ జాబోరెపెంటూ, మాజీ సర్పంచ్ బండే తుకారం, గ్రామ పెద్దలు గాదె అనిల్, గాదె అవినాష్, గాదె శివకుమార్, రామగిరి పురుషోత్తం, రామగిరి దివాకర్, ఎర్మీ తుకారాం, ముండే రాజు, బండే గోవింద్, బండే సంతోష్, విభూతి శివశంకర్, ఇ టన్ కర్ నామ్ దేవ్, అర్చకులు మనోజ్ దేశ్ పాండే, రాములు, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించిన మాజీ శాసన సభ్యులు కోనేరు కొనప్ప

**కాగజ్ నగర్ రూరల్: ఆగష్టు 21 (ప్రజాజ్యోతి)**

కాగజ్‌నగర్ మండలంలోని దహేగాంకి వెళ్లే రహదారి బట్టుపల్లి అందవెల్లి మధ్యలో పూర్తిగా బురదమయం తో వాహనదారులు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు కోనేరు కొనప్ప తక్షణమే మరమ్మతులు చేపట్టి మరమ్మతు పనులను ప్రారంభించి ప్రత్యక్షంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా రోడ్డు మరమ్మతు పనులు వేగవంతంగా పూర్తి చేయాలి అని సూచించారు. ప్రజలకు సౌకర్యం కల్పించడమే ముఖ్యమైన ధ్యేయం అని స్పష్టం చేశారు.పనులను పర్యవేక్షిస్తున్న కోనేరు కృష్ణ గారిని కొనప్ప అభినందించి, ఈ రోడ్డు మరమ్మతు పనిలో శ్రమిస్తున్న కార్మికులను ప్రోత్సహించారు. పనులు సమయానుకూలంగా ముగించేందుకు సూచనలు ఇచ్చారు. ఈ రహదారి పనుల్లో ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు అందించిన సహకారం పట్ల మాజీ ఎమ్మెల్యే కొనప్ప కృతజ్ఞతలు తెలిపారు. అలాగే భట్టుపల్లి, అందవెల్లి మరియు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు చూపిన సహకారాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు.ప్రజా సేవా స్ఫూర్తిగా, పనిలో పాల్గొన్న వారందరికీ స్థలంలోనే భోజన వసతి కూడా కల్పించడం విశేషం.



# విషజ్వరాలపై ప్రభుత్వం తక్షణమే హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

ప్రభుత్వ ఆసుపత్రుల్లో సదుపాయాలు పెంచాలి

వంగరి ప్రవీణ్ (సమాచార హక్కు రక్షణ చట్టం 2005 కొమురం భీం జిల్లా ప్రధానకార్యదర్శి )

**కాగజ్ నగర్ రూరల్, ఆగష్టు 21 (ప్రజా జ్యోతి):**



ప్రస్తుతం విషజ్వరాలు విస్తరిస్తున్న తరుణంలో గ్రామీణ ప్రాంతాల్లో మరియు అత్యధికంగా విషజ్వరాలు ఉన్నటువంటి ప్రాంతాల్లో ప్రభుత్వం తక్షణమే ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. పేద ప్రజలు ఆసుపత్రులకు వెళ్లలేని పరిస్థితి దృష్ట్యా, వారికి తక్షణ వైద్య సదుపాయాలు అందించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ దవాఖానల్లో వైద్యులు, వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని వంగరి ప్రవీణ్ కోరారు. పేద ప్రజలకు అవసరమైన మందులు, రక్త పరీక్షలు, ఇతర వైద్య సదుపాయాలు సమకూర్చేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వైద్య సదుపాయాలు దగ్గర్లో లభిస్తేనే గ్రామీణ ప్రజలు రక్షితంగా ఉంటారు అని ఆయన స్పష్టం చేశారు. అనంతరం
ప్రజలకూ ఆయన సూచనలు చేశారు:

- ఇంటివద్ద, చుట్టుపక్కల చెత్త పేరుకోకుండా శుభ్రత పాటించాలి.
- నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి, దోమల పెంపకానికి అడ్డుకట్ట వేయాలి.
- తాగునీటిని మరిగించి తాగాలి.
- జ్వరం, దగ్గు, తలనొప్పి వంటి లక్షణాలు కనపడితే వెంటనే డాక్టర్లను సంప్రదించాలి.
- పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.

ప్రతి కుటుంబం తమ ఇంటి ఆవరణలో స్వచ్ఛత పాటిస్తేనే వ్యాధుల వ్యాప్తిని నివారించగలం. ప్రభుత్వం తన వంతు చర్యలు చేపట్టగా, ప్రజలు కూడా సహకరించాలి అని తెలిపారు.
సమాచార హక్కు రక్షణ చట్టం పరిధిలో ప్రజల సమస్యలను వెలుగులోకి తెస్తూ, వాటి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని వంగరి ప్రవీణ్ స్పష్టం చేశారు.

# నూతన ఎస్ ఐ నీ కలిసి న వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**వాంకిడి,ఆగస్టు 21(ప్రజాజ్యోతి )**

వాంకిడి మండల నికి నూతనంగా వచ్చిన ఎస్ ఐ డి మహేందర్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించి న వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురునులే నారాయణ వారి వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మండా కార్ అనిల్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు జబోరే గణేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్. దాదజి. యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ మాజీ అధ్యక్షులు దుర్గం జీవన్,మాజీ ఉప సర్పంచ్ సెల్వట్ కార్ పెంటు,సీనియర్ నాయకుడు పందిర్ల గుండయ్య, బెండర అధ్యక్షులు వాడై పాండు, జైత్ పూర్ అధ్యక్షులు కొలె పత్రు, కొట్రగ డే. విలాస్ యూత్ నాయకులు జాడే సునీల్,ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బెందరే కృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్రే ధర్మ,సామల రమేష్,.ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# మాధవ సేవ సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "స్వర్ణామృత ప్రాశన"

**మంచిర్యాల, 21, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల లోని బెల్లంపల్లి చౌరస్తా దగ్గర, హనుమాన్ ఆలయం వద్ద ఉన్న" మాధవ సేవ సమితి చారిటబుల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో ప్రతినెల పుష్యమి నక్షత్రము సందర్భం గా పిల్లలకు "స్వర్ణామృత ప్రాశన" ఇచ్చే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవ సేవా సమితి చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున ఈ స్వర్ణామృత ప్రాశన పిల్లలకి ఇవ్వబడుతుందని, దీనివల్ల పిల్లలలో రోగ నిరోధక శక్తి, స్మరణ శక్తి, గ్రహణ శక్తి, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. అలాగే మేధాశక్తిని సమగ్ర మైన శరీర కాంతిని, బలాన్ని పెంచుతుందని, శారీరక, మానసిక ఎదుగుదలకు కూడా సహాయపడుతుందన్నారు. గ్రహ బాధలను తొలగింఛి , శుభం కలుగ జేస్తుందని, దిన్ని ఉపయోగించిన ఆరు మాసాల లోపు మేధావిగా అన్ని పనుల్లో మెప్పును పొందుతారని తెలిపారు. హైపర్ యాక్టివ్ ఆంటీజం, నత్తి అనగా మాటలు సరిగ్గా రాకపోవడం, మెదడు సరిగా ఎదగపోవడం వంటి వాటికి కూడా సమర్థవంతంగా ఈ స్వర్ణామృత ప్రాశన పనిచేస్తుందని వారు వివరించారు. ఈ ప్రాసనను 16 ఏళ్ల లోపు మాత్రమే వాడాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వొద్నాల రాజేందర్, కోశాధికారి రేవల్లి బాపూజీ , సభ్యులు పెంట శ్రీనివాస్, చందా కిరణ్ కుమార్, నగర కార్యవర్గ పర్వతాల నరసయ్య లు పాల్గొన్నారు.







# ప్రశాంత వాతావరణం లో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి.ఎస్.ఐ జన్నారం

**జన్నారం,ఆగస్టు21(ప్రజాజ్యోతి)**

ఈ నెల 27 నుండి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్.ఐ గొల్లపెల్లి అనూష పిలుపునిచ్చారు. గురువారం రోజున మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో గణేష్ నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు వివిధ మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ అనూష మాట్లాడుతూ పండగలు మన సంస్కృతి కి,ఐక్యత కు ప్రతీకలని,వాటిని సహోదర భావంతో జరుపుకోవలన్నారు. విగ్రహాల



ఏర్పాటుకు పోలీస్ శాఖ నుండి తప్పనిసరిగా అనుమతి పొందాలని, విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన పూర్తి సమాచారం ఆన్లైన్ ద్వారా అందించాలని తెలిపారు.ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,రాత్రి సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 9 రోజులు మండపం వద్ద తప్పనిసరిగా వాలంటీర్లు పడుకోవాలని తెలిపారు.ప్రతి రోజు పోలీస్ సిబ్బంది వచ్చి మండపాలను సందర్శిస్తారు. విద్యుత్ షాక్ క్ గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు, కమిటీ సభ్యులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి సభ్యులు మరియు మత పెద్దలు,మండప నిర్వహకులు పాల్గొన్నారు

# రైతులను ఆదుకుంటాం...

**బెజ్జూర్ఆగస్టు21(ప్రజాజ్యోతి):**

ఇటీవలే కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రాణహిత నదీ పరివాహక ప్రాంతంముంపుకు గురైంది పాపన్నపేట్.తలాయి.తిక్కపల్లి.సోమిని. ప్రాంతాలలో ఉప్పొంగి పంటలు నష్టపోయిన రైతులు బాధపడవద్దని మీకు అండగా ఉంటామని తెలిపారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ గారుఅన్నారు. గురువారం మండలంలోని ప్రాణహిత బ్యాక్ వాటర్తో నీట మునిగిన పంటలను అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు ఎకరానికి రూ. 10వేలు ప్రభుత్వం నుంచి అందజేస్తామన్నారు. ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కష్ణారావు కూడా జిల్లా పర్యటనలో పరిహారం ఇస్తామని అన్నారు. అలాగే ప్రతి రైతు వద్దకు వ్యవసాయ శాఖ అధికారులు వచ్చి నష్టం వాటిల్లిన వివరాలు సేకరిస్తారని తెలిపారు. అధికారులు, రాజకీయ నాయకుల ప్రలోభాలకు గురికాకుండా నష్టం వాటిల్లిన ప్రతి రైతుకు పరిహారం అందేలా చూడాలని వ్యవసాయ శాఖ మండల అధికారి రామకృష్ణను ఆదేశించారు. అలాగే నష్టపోయిన రైతులు ఎమ్మెల్సీతో మాట్లాడుతూ గతంలో నష్టం జరిగినప్పుడు సిర్పూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పరిహారం వచ్చిందని, బెజ్జూర్ మండలం తప్పా అని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్సీ అధికారులు నిర్ణీతమైన సమయాల్లో సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని అన్నారు. పంట నష్టపోయిన రైతుకు పరిహారం రాకుండా ఉంటే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే యూరియా రైతులందరికీ అందుతుందని, కొంత సమయం పట్టినా సరిపడ యూరియా వచ్చేలా అధికారులతో మాట్లాడతానన్నారు. సమస్యలు ఉన్న రైతులు తహశీల్దార్ రామ్మోహన్ రావు, ఎంపీడీవో బండారి ప్రవీణ్ కుమార్, వ్యవసాయ శాఖ మండల అధికారి రామకృష్ణకు ఫిర్యాదు చేయాలని సూచించారు.



# శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి - ఏసిపి రవి కుమార్..

మందమర్రి , ఆగస్టు 21(ప్రజాజ్యోతి):

మందమర్రి గణపతి నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ అన్నారు. గణేష్ ఉత్సవాల ఏర్పాట్ల పై హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు అలాగే పలు మత పెద్దలతో గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ కేంద్రంగా శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైనా ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ పండుగలు సంస్కృతికి, ఐక్యతకు ప్రతీకలని సహోదర భావంతో జరుపుకోవాలన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తుందని తెలిపారు. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని, ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. గణేష్ నవరాత్రులలో డీజే సౌండ్ సిస్టమ్ లకు ఎలాంటి అనుమతి లేదని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా వ్యాపించే అసత్య ప్రచారాలు, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే అభ్యంతరకర పోస్టుల పట్ల ప్రజలు



అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాంటివి దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎవ్వరు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించారు. అనంతరం మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ విగ్రహాల నిమజ్జనం సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ ఎస్ఐ రాజశేఖర్, అదనపు ఎస్ఐ శ్రీనివాస్, ఇతర పోలీస్ సిబ్బంది, గణపతి మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు..

# వాంకిడి నూతన ఎస్సై మహేందర్ మర్యాదపూర్వకంగా కలిసి జర్నలిస్టు



వాంకిడి,ఆగస్టు 21(,ప్రజాజ్యోతి )

వాంకిడి నూతన ఎస్సై మహేందర్ ను వాంకిడి మండల జర్నలిస్ట్ లు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తాను అని విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో ఆర్. తిరుపతి. జాడి శ్రీనివాస్. దుర్గం. భీం రావు.సీఎచ్ అరుణ్,మున్నా పాల్గొన్నారు.

# తోకముడిచిన మండల కాంగ్రెస్ నాయకులు



వాంకిడి,ఆగస్టు 21(ప్రజాజ్యోతి )

వాంకిడి మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ వద్దకు రాకుంటే పరువు పోతుందని భావించి కాంగ్రెస్ నాయకులు వచ్చారు, తదనంతరం భారతీయ పార్టీ నాయకులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక తోక ముడిచి ఎంపీడీవో కార్యాలయం వద్ద మాట్లాడకూడదు మనం ఎక్కడైనా వేరే ప్లేస్ లో మాట్లాడదామని సమాధానం ఇచ్చి అక్కడనుండి వెళ్లిపోవడం జరిగింది. భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలగతి సుచిత్ మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీ సభ్యులకు మరియు కాంగ్రెస్ నాయకులకు ఇచ్చుకున్నారు నిరుపేద ప్రజలకు ఇవ్వడం లేదు దీనిపైన అధికారులు మరోసారి విచారణ చేపట్టి అనర్హులను తొలగించి అర్హులైన నిరుపేదలకు ఇల్లు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది ఇల్లు ఇవ్వని పక్షంలో సోమవారం రోజు నుండి వాంకిడి ఎంపిడిఓ కార్యాలయం ముందు నిరవధిక నిరాహార దీక్ష చేపడతామని తెలిపారు,ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ వాంకిడి మండలాధ్యక్షులు చీడార్ల నరేష్ బిజెపి జిల్లా నాయకులు వనపర్తి సదాశివ్ మండల కార్యదర్శి ఏకబిలో నరేందర్ బీజేవైఎం వాంకిడి మండల అధ్యక్షులు మండోకర్ వికాస్ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి దుర్గం అక్షయ్ సోషల్ మీడియా మండల కన్వీనర్ పైశెట్టి వేణు యువమోర్చా నాయకులు తిరుపతి,చింటూ కార్తీక్ గణేష్ పాల్గొన్నారు.

# తాటి చెట్టు పై నుంచి గీత కార్మికుడికి గాయాలు

తాండూర్ ఆగస్టు 21 ప్రజా జ్యోతి

తాండూర్ మండలంలోని మాదారం 3ఇంక్లైన్ గ్రామ శివారులోని తాటి చెట్టు పై నుంచి పడి రంగు లక్ష్మి నారాయణ గౌడ్ అనే గీత కార్మికుడికి గాయాలయ్యాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం త్రీక్లైన్ గ్రామానికి చెందిన లక్ష్మి నారాయణ గౌడ్ గురువారం సాయంత్రం అదే గ్రామ శివారులోని బిటి రోడ్డు పక్కన ఉన్న తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా కాలు జారి ప్రమాదవశాత్తు కిందపడిపోయాడు దీంతో ఆ వ్యక్తికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.. .

# అడా ప్రాజెక్టు నీటి ప్రవాహంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దోత్రే వెంకటేష్ గారికి వినతి



వాంకిడి,ఆగస్టు 21(ప్రజాజ్యోతి )

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం జై త్ పూర్ బోర్ద గ్రామంలో సుమారుగా 10 మంది రైతులకు 30 ఎకరాల పంట నష్టం అడా ప్రాజెక్టు నీటి ప్రవా హం తో జరిగింది, నాలుగు రోజులు కుర్సున్న భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టు 7 గేట్లు ఎత్తడంతో వాగు ద్వారా పత్తి చేనులోకి నీరు చేయడంతో పంట మొత్తం నీట మునగడం తో రైతులకి నష్టం జరిగింది, అయిందా ఆ పంట నష్టానికి సుమారుగా ఎకరాకి 50వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది, వారు సానుకూడా స్పందించి వ్యవసాయ అధికారులు పంపించి నీట మునిగిన పంటచేళ్లను పరిశీలించి నష్టపోయిన వారికి పరిహారం అందించేలా ప్రభుత్వానికి తెలియజేసి చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గొడిసెల కార్తీక్, గెడం టీకానంద్, పాల్గొన్నారు

# నకిలీ మందుల బెడదను అరికట్టాలి, లేదంటే ఉద్యమాలు తప్పవు

ఆసిఫాబాద్, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి)

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ఫెర్టిలైజర్ షాప్ లో నకిలీ మందుకుని, వాడి పత్తి పంట నష్టపోయిన, రైతు అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు. దినకర్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో నామమాత్రంగా ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ చేస్తున్న వ్యవసాయ అధికారులని, ఆరోపించారు. ఇలా చేయడంతో అమాయక రైతులను చూసి నకిలీ మందులను అంటగడుతున్న ఫెర్టిలైజర్ షాపులని, దీనిపై వెంటనే ఉన్నతాధికారులు విచారణ జరిపించాలని, చర్యలు తీసుకొని నష్టపోయిన ఆ రైతులకు న్యాయం చేయాలని, సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నామని, పేర్కొన్నారు.లేనట్లయితే రైతులకు న్యాయం జరిగే వరకు పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ నష్టపోయిన రైతులకు అండగా పోరాడుతుందని, తెలిపారు. నకిలీ మందును వాడటంతో రైతు పత్తి చెట్లు కాలిపోయిన మాదిరిగా తయారయ్యి,పాడైపోయాయని వాపోయారు. జిల్లాలో ఎక్కడో ఒక చోట మండలాల్లో,జిల్లా కేంద్రంలో నకిలీ మందులు రాజ్యం ఏలుతున్న అధికారులు తనిఖీలు నామమాత్రంగా చేయడంతో నిరుపేద రైతులు తీవ్రస్థాయిలో ఈవిధంగా నష్టపోతున్నారన్నారు. ఇటీవల వాంకిడిలో సైతం ఇలాగే జరిగిందని, పత్రికలో రావడం జరిగిందన్నారు. ఇలా ఎందుకు అయిందని, ఫెర్టిలైజర్ షాపుల యజమానులను అడిగితే ఏదో ఒకటి చెబుతూ దాటేస్తు, పొంతన లేని సమాధానాలు ఇస్తున్నారని,మళ్ళీ ఈ మందు ఆ మందు అంటూ, రైతుల జేబులు గుల్ల అవుతూ పెట్టుబడి పెరిగి రాబడి తగ్గుతుందని,నష్టపోయిన రైతులు అప్పుల పాలై, తీసిన అప్పు తీర్చక అప్పుల బాధతో,పంట నష్టాల ఊబిలో చిక్కుకొని తనువులు చాలించి పోతుంటే గుండె తరుక్కు పోతుందని అన్నారు. ఆరుగాలం కష్టాలను భరించి పంటలు కంటికి రెప్పలా పంటలను రైతులు కాపాడు కోవడానికి అనేక మందులకు విచ్చలవిడిగా ఖర్చులు చేసినప్పటికి నకిలీ మందులతో పంటలన్నీ ఇలా కాలిపోయిన ఆకారంలో కళ్ళకు అవు పడగ రైతన్నల గుండె ఆగిపోతుందని తెలిపారు.ఎన్నో బాధలు ఎన్నో కష్టాల నుంచి మునిగి తేలిన రైతుల పంటలకు సైతం తగిన ధర ఉండకపోవడం బాధ్యతకరమన్నారు. నకిలీ మందులను అమ్మే ఫెర్టిలైజర్ షాపులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, పంటను కోల్పోయిన రైతులకు ఫెర్టిలైజర్ షాపు యజమానులే నష్టపోయిన రైతులను ఆదుకునేలా చూడాలని కోరారు. ఇలా చేస్తేనే నకిలీ మందుల బెడద పోతుందని, భావించారు.డబ్బులు ఇచ్చిన నకిలీ మందులను అమ్మడం ఎంత వరకు సమంజసం అని మండిపడ్డారు.



అమాయక ప్రజలను,రైతులను మోసం చేయడం అనేది దేవుడిని మోసం చేయడమేనని తెలిపారు. నకిలీ మందుల బెడద అరికట్టాల్సిన బాధ్యత సంబంధించిన అధికారులపై ఎంతైనా ఉందని,డిమాండ్ చేశారు. లేనియెడల నష్టపోతున్నా..రైతులతో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

# గణేష్ నవరాత్రుల ఉత్సవాలపై సమావేశం పలు సూచనలు



**కాసిపేట ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)**

దేవాపూర్ ఎస్సై గంగారం గురువారం పీస్ కమిటీ మెంబర్ల తో గణేష్ మహారాత్రుల ఉత్సవాల గురించి సమావేశం ఏర్పాటు చేశారు ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి,అని సూచించారుభద్రత,బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర పోలీసు వెబ్సైట్ లో గణేష్ విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులకు అనుమతి కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ, మండపం కు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే అని ఈ సమాచారం ద్వారా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందన్నారు. పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తరువాత నే వినాయక మండాపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.%ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, అది ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యులు పేర్లు వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే తేదీ సమయం, ప్రదేశం, ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు, అదేవిధంగా మండప నిర్వహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు నిర్వాహకులు పాటించవలసిన నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలని సూచించారు.

# దేవాపూర్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలో పెద్దపులి అలజడి

**కాసిపేట ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని దేవాపూర్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని రోంపల్లి అటవీ ప్రాంతంలో ఆవుల పై పెద్దపులి దాడి చేసి తుమ్రం మల్కు కి చెందిన ఒక ఆవుని నైతం శేఖర్ కు చెందిన ఒక ఆవుని తుమ్రం భీము కి చెందిన ఒక దూడ ను హత మార్చింది. అని దేవాపూర్ రేంజర్ అనిత తెలిపారు.. రోంపల్లి అటవీ పరిధిలోకి వెళ్లిన ఆవుల పై పెద్ద పులి దాడి చేసిందని . ఈ దాడిలో రెండు ఆవులు, ఒక లేగ దూడను హతమార్చిందని తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృదిని చూసి ఓర్వలేక పోతున్న జేజేపీ నాయకులు



**వాంకిడి,ఆగస్టు 21( ప్రజా జ్యోతి)**

వాంకిడి మండల కేంద్రం లోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ మాజీ దుర్గం జీవన్ మాట్లాడుతూబీజేపి నాయకులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృదిని చూసి ఓర్వలేక మరియు పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంటే వాళ్ళకు మింగుడు పడకుండా ఇటువంటి నీచ రాజకీయాలు చేస్తున్నారు.ఇటువంటి వారికి ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లో నే ఉన్నాయి అని అన్నారు రాబోయే స్థానిక ఎన్నికలో ఎదుర్కనే దమ్ము లేక ఇటువంటి పిచ్చి వేషాలు వేస్తున్నారు ఇందిరమ్మ ఇండ్ల పంపిణి డబ్బులు తీసుకొని ఇండ్ల ఇవ్వడం అనేది సరికాదు ఇది పూర్తిగా అవస్తవం ఇండ్ల పంపిణి లో పంచాయతీ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్ ల ముఖ్య పాత్రలు ఉంటాయి అని అన్నారు,కొంత మంది బీజేపీ నాయకులు రాజకీయం లబ్ధికోసం పూర్తిగా అవసస్త్వం మాట్లాడుతున్నారు అని అన్నారు గత పది సంవత్సరాలుగా కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం అధికారం లో ఉండి ఓ ఒక్క రాష్ట్ర లో ఇండ్లు ఇవ్వలేదు బీజేపీ ప్రభుత్వం ఏ రాష్ట్ర లో కూడా సన్న బియ్యం ఇవ్వడం లేదు మన ప్రభుత్వం పేద వారి ఒక్క ఇళ్ళు ఇవ్వడం బీజేపీ ప్రభుత్వనికి నచ్చడం లేదు ప్రజలు కష్టం సుఖాలు పట్టిచుకునేది ప్రజా ప్రభుత్వం అని వారు అన్నారు ఇందిరమ్మ కమిటీ సభ్యులు డబ్బులు తీసుకొని ఎంపిక చేశారని ఆరోపణలు చెయ్యటం సరికాదు.లేని పక్షాన మళ్లీ ఇలాంటి నిజం లేని ఆరోపణలు చేయడం సరికాదు మళ్లీ ఇలాంటి అవస్థ వాళ్లని కాంగ్రెస్ కార్యకర్తలపై ఆరోపణలు చేస్తా అంటే ఖబర్దార్ బిజెపి నాయకులారా... అంటూ మడిపడ్డారు ఈ కార్యక్రమం మండల తదితరులు ఉన్నారు.

# వినాయక మండపాల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి

## శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

## గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే

## నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి

## పట్టణ ఎస్సై జి రాశేఖర్

**రామకృష్ణాపూర్, ఆగస్టు 21(ప్రజాజ్యోతి):**

పట్టణంలోని వినాయక మండపాలు, విగ్రహాల వివరాలను పోలీస్‌శాఖ ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసుకోని పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని తద్వారా మండపాల వద్ద భద్రత బందోబస్తు నిర్వహించడం సులభతరం అవుతుందని పట్టణ ఎస్సై జి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండపాల నిర్వాహకులు ఆన్లైన్లో పూర్తి వివరాలు నమోదు చేయడం వలన మాత్రమే వినాయక మండపాలకు అనుమతి లభిస్తుందని తెలిపారు. % ఈ లింకుపై క్లిక్ చేసి అందులో దరఖాస్తుదారుల వివరాలు విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, మండపం ఎత్తు, విగ్రహం ఎత్తు, కమిటీ సభ్యుల పేర్లు, మొబైల్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే తేదీ, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జనానికి ఉపయోగించే వాహనం, వాహనం యొక్క నెంబరు, డ్రైవర్ పూర్తి వివరాలు ఆన్లైన్ ప్రక్రియ ద్వారా నమోదు చేయవలసి ఉంటుందని ఎస్సై సూచించారు. మండపాల నిర్వహకులు మండపాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలని నిమజ్జనంకు తరలి వెళ్లే సమయంలో పూర్తి కండిషన్ లో ఉన్న వాహనాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. డీజే లపై నిషేధం ఉన్నందున శోభాయాత్ర సమయంలో ఎట్టి పరిస్థితుల్లో డిజె లు ఉపయోగించరాదని, మండపాలలో 24 గంటలు తప్పనిసరిగా ఇద్దరు వాలంటరీలను అందుబాటులో ఉంచేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద అనుకోకుండా అగ్ని ప్రమాదం జరిగితే ముందస్తు జాగ్రత్తగా రెండు బకెట్ల నీళ్లు, రెండు ఇసుక బస్తాలు, మంటలు ఆర్పేందుకు యాంటి ఫైర్ ఎక్విప్మెంట్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మండపాల వద్ద పేకాట ఆడడం, మద్యం సేవించడం, అన్య మతస్తులను కించపరిచేలా ప్రసంగాలు చేయడం, పాటలు పాడడం వంటివి చేయరాదని తెలిపారు. మండపాల వద్ద




పాయింట్ బుక్కును ఏర్పాటు చేసుకొని ప్రతిరోజు తనిఖీ చేయడానికి వచ్చిన పోలీసులకి సహకరించాలని, మండపాల వద్ద అనుమానాస్పదంగా ఏవైనా బ్యాగులు ప్లాస్టిక్ సంచులు వస్తువులు కనబడితే వెంటనే పోలీస్ స్టేషన్కు లేదా 100 నెంబర్ కు సమాచారం అందించాలన్నారు. పట్టణ ప్రజలు సుప్రీంకోర్టు ఆదేశాలు పాటిస్తూ పోలీస్ డిపార్ట్మెంట్ కు సహకరిస్తూ గణపతి నవరాత్రులను శాంతియుత వాతావరణంలో ఆధ్యాత్మిక భావన భక్తశ్రద్ధలతో స్నేహభావంతో ఎలాంటి గొడవలు ప్రమాదాలకు తావివ్వకుండా విజయవంతంగా జరుపుకోవాలని పట్టణ ఎస్సై జి రాజశేఖర్ ప్రజలకు సూచించారు.

# వర్తక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**రామకృష్ణాపూర్, ఆగస్టు 21(ప్రజాజ్యోతి):**

రామకృష్ణాపూర్ పట్టణంలోని బిజోన్ వర్తక సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం శ్రీలక్ష్మి గణేష్ మండపం వద్ద వర్తక సంఘం సభ్యులు ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షునిగా ఆడేపు కృష్ణ కుమార్, ప్రధాన కార్యదర్శి కొండ కుమార్, కోశాధికారి ఎముల దేవేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి గోక శ్రీనివాస్, ప్రచార ప్రతినిధి పరికిపండ్ల రాజు, గౌరవ అధ్యక్షులు పాలకుర్తి గంగాజలం, గౌరవ సలహాదారులు ఆడెపు లక్ష్మణ్, వెంగళదాసు సత్యనారాయణ, బత్తుల శ్రీనివాస్, ఆడెపు తిరుపతి, ఉపాధ్యక్షులు గుండా రమేష్, కేతుపల్లి నారాయణరెడ్డి, కొక్కుల సతీష్, గడ్డం శ్రీనివాస్, బండి మల్లేష్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ వర్తక సంఘం సభ్యుల సమస్యల పరిష్కారానికి తోడ్పడతానని వర్తక సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

వారి వద్ద నుండి 10,980 రూపాయల నగదును 52 ప్లేయింగ్ కార్డులను స్వాధీనం చేసుకొని

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్



కౌటాల:ఆగస్టు 21, ప్రజా జ్యోతి న్యూస్:-

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని కౌటాల మండలం తలోడి గ్రామం లో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను టాస్క్ ఫోర్స్ పోలీసుల బృందం పట్టుకొని, వారి వద్ద నుండి రూ.10,980/- నగదు52 ప్లేయింగ్ కార్డు లను స్వాధీనం చేసుకున్నా మని టాస్క్ ఫోర్స్ సి.ఐ, రానా ప్రతాప్ అన్నారు. రాణా ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం నిట్టూరి సతయ్య తండ్రి రామయ్య, రుద్రాపూర్ గ్రామం, చింతలమనే పల్లి,ఎర్రోల్ల వెంకటేశ్ తండ్రి స్వామి తాలోడి కౌటాల,దుర్గం గణేష్ సన్నాఫ్ రోషయ్య, కౌటాల,బోర్కుట్ విటల్ తండ్రి లక్ష్మణ్, కౌటాల, బొద్దు రవి తండ్రి శంకర్, లోనావెల్లి, సిర్పూర్-టిపై కౌటాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు చేపట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ హెచ్చరిం చారు.ఈ టాస్క్ లోఎస్ఐ రాజు, హెడ్ కానిస్టేబుల్ మహమూద్, కానిస్టేబుల్స్ విజయ్, మధు, రమేష్, స్పెషల్ పార్టీ సిబ్బంది గౌస్, సాయి,ప్రకాష్ లు పాల్గొన్నారు.

# జిల్లాలో 41 పాఠశాలలలో పూర్వ ప్రాథమిక తరగతులు నిర్వహణ

తాత్కాలిక పద్ధతిన పని చేసేందుకు దరఖాస్తుల స్వీకరణ

ఎంపిక స్థానికత, మెరిట్ ఆధారంగా

జిల్లా విద్యాశాఖ అధికారి

ఆసిఫాబాద్,ఆగస్టు 21 (ప్రజాజ్యోతి)

2025 -26 విద్యా సంవత్సరానికి గాను ఆసిఫాబాద్ జిల్లాలో 41 పాఠశాలలలో పూర్వ ప్రాథమిక తరగతులు నిర్వహించడానికి ప్రభుత్వం అనుమతించడం జరిగిందని, ఈ పాఠశాలలలో తాత్కాలిక పద్ధతిన ఈ విద్యా సంవత్సరం చివరి వరకు పని చేసేందుకు అర్హత కలిగిన మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం. జరుగుతుందని, జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి పాఠశాలకు ఒక ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఒక ఆయా పోస్టులకు మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఇన్స్ట్రక్టర్ పోస్టుకు గాను అభ్యర్థులు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలని, ఆయా పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తులను ఎంపిక చేసిన పాఠశాలలలోని అందజేయవలసి ఉంటుందని, ఎంపిక స్థానికత, మెరిట్ ఆధారంగా జరుగుతుందని, ఆసక్తి, అర్హత గలవారు ఈ నెల 25వ తేదీ ఉదయం 10 గంటలలోగా దరఖాస్తులను ఎంపిక చేసిన 41 పాఠశాలలలో అందజేయాలని, తెలిపారు. అభ్యర్థుల వయోపరిమితి 18-44 సంవత్సరాలు ఉండాలని, షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల మహిళలకు 5 సంవత్సరాలు, ఎక్స్ సర్వీస్ పర్సన్ లకు 3 మూడు సంవత్సరాలు, దివ్యాంగ మహిళలకు 10 సంవత్సరాలు వయసు సడలింపు ఉంటుందని, తెలిపారు.

# బ్యాంకులో సొమ్ము మాయం

- భారీ అవకతవకలు గుర్తించిన అధికారులు
- బ్యాంకును సదర్శించి విచారణ చేపట్టిన సీపీ అంబర్ కిషోర్ ఝా



చెన్నూరు ఆగష్టు 21(ప్రజాజ్యోతి)

చెన్నూరు ఎస్బీఐ బ్యాంకు రెండవ బ్రాంచులో బంగారం, నగదులో భారీ అవకతవకలను అధికారులు గుర్తించారు. 80లక్షల నగదుతో పాటు దాదాపు 2కోట్ల విలువైన బంగారం మాయమైనట్లుగా బ్యాంకు అధికారులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించి పోలీసులకు పిర్యాదు చేయగా, ఈ విషయం స్థానికంగా దుమారం లేపింది. విషయం తెలిసిన రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా సంఘటన స్థలానికి చేరుకొని విచారణ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. బ్యాంకులో నగదు బంగారం మాయమైనట్లు బ్యాంక్ మేనేజర్ ఫిర్యాదు మేరకు క్లూస్ టీం సహాయంతో అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నామని, ఇప్పటివరకు 80 లక్షల నగదు రెండు కోట్ల విలువైన బంగారం చోరీకి గురైనట్లు బ్యాంకు అధికారులు గుర్తించారని, ప్రస్తుతం బ్యాంక్ ఆడిట్ కొనసాగుతుండగా రేపటిలోగా ఇంకా ఎంత మేరకు చోరీ జరిగిందనే విషయం తెలుస్తుందని, బ్యాంకులో క్యాషియర్ గా విధులు నిర్వహించే నరిగె రవీందర్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడని, తొందర్లోనే చోరీకి పాల్పడ్డ వ్యక్తులను పట్టుకుంటామని సీపీ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.

# మద్యం మత్తులో, గొడవపడి,ఆత్మహత్య

ఆసిఫాబాద్, క్రైం ప్రతినిధి ఆగస్టు 21 ప్రజాజ్యోతి

ఆసిఫాబాద్ పట్టణంలో కార్పెంటర్ గా పనిచేస్తున్న కన్యకా పరమేశ్వరి టెంపుల్ దగ్గరలో నివాసం వుండే ముఖేష్ (30) అనే వ్యక్తి బుధవారం రాత్రి మద్యం మత్తులో, కుటుంబ సభ్యులతో గొడవపడి, భార్య, పిల్లలను బయటకు పంపి ఇంట్లో వున్న చున్నీతో ఉరివేసుకుని మృతిచెందాడు. భార్య సంపత్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# మాకు న్యాయం చేయండి

కాసిపేట ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)

కాసిపేట కు చెందిన పోలవేణి స్వరూప శ్రీనివాస్ అనే తమకు తమ మామ పేరు మీద గల ఇల్లు కాసిపేట లో కలదని తమకు వంశపారం పర్యంగా వస్తున్న ఇంటికి ఆనుకోని 6 గుంటల పెరడు కలదు అని పెద్దల సమక్షంలో రాసుకున్న సాధాబాయినామా పత్రం కూడా ఉందని. చాలాసార్లు మాపై కొంతమంది మాపై తగదాకి దిగారు అని తెలిపారు. ఇటీవల గత నెల 23 తేదీన తమ భూమి చుట్టు కంచె వేసుకుంటే వచ్చి కంచెను ధ్వంసం చేయగా . ఈ విషయం పై పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా . భూమి దగ్గరకు ఇకపై వెళ్ళము అని రాసి రాసిచ్చినవారు . మరల ఈనెల 21 వ తేదీ బుధవారం భూమి దగ్గరికి వచ్చారని. విషయం తెలుసుకున్న తాము భూమి దగ్గరకు వెళ్లి వారిని అడగగా మాపై వారు వెంట తెచ్చుకున్న, పార, గడ్డ పార, గొడ్డలి తో దాడికి దిగారని తెలిపారు నాపై దాడి చేసి . మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అని అన్నారని మాకు పలువురి అండదండలు ఉన్నాయని ఎవరు ఏం చేయలేరాని భయభ్రాంతులకు గురించి చేస్తున్నారని కాసిపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఇంటికి భూమికి సంబంధించిన అన్ని పత్రాలు ఉన్నాయని గత కొన్ని సంవత్సరాలుగా ఇంటి పన్ను పడుతున్నామని తెలిపారు

# ఆ...ఎస్పి చేసిన కార్యక్రమానికి విశేష స్పందన, మన జిల్లాలో కూడ అది ఉండేలా చూడాలి

ఆసిఫాబాద్, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి)



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో (మెసేజ్ యువర్ ఎస్పి) వాట్సప్ కంప్లైంట్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని, జిల్లా ఎస్పి కాంతిలాల్ సుభాష్ పాటిల్ ని ఎన్ఎచ్ఆర్సి,ఎన్జీఓ తరపున ఒక మీడియా ప్రకటనలో రాథోడ్ రమేష్ విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంభించిన, ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లాలో విశేష స్పందన లభిస్తోందన్నారు.ఇది మన జిల్లాలో ఎందుకు ప్రారంభించకూడదని అభిప్రాయం వ్యక్తం చేశారు. నేరాలు, అసాంఘిక కార్యక్రమాలు, ప్రజలను, ప్రభుత్వ ఉద్యోగులను, బెదిరింపులకు, పాల్పడే వారి సమాచారాన్ని,తెలిపేందుకు, పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయడానికి భయపడే, సామాన్య ప్రజలకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని, జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ అభిప్రాయపడ్డారు. జిల్లాలోని అనేకమంది ప్రజలు బెదిరింపులకు పాల్పడుతున్న వారి వివరాలను, తెలిపేందుకు, భయపడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంతో జిల్లాలో నేరాలు, బెదిరింపులు తగ్గుముఖమయ్యే అవకాశం ఉందని, భావించారు.జిల్లా ప్రజల సౌకర్యార్థం (మెసేజ్ యువర్ ఎస్పి) కార్యక్రమాన్ని ప్రారంభించే విధంగా ఆలోచన చేయాలని, ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిటీ కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా తరపున జిల్లా పోలీస్ శాఖను కోరుతున్నామని తెలిపారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలి

రామకృష్ణాపూర్, ఆగస్టు 21(ప్రజాజ్యోతి):

వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో, మత సామరస్యంతో విజయవంతంగా నిర్వహించుకోవాలని మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి పిలుపునిచ్చారు.గురువారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు వివిధ మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ.శశిధర్ రెడ్డి, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతికి, ఐక్యతకు ప్రతీకాలని, వాటిని సహోదర భావంతో జరుపుకోవాలన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తుందని తెలిపారు. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని, ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. గణేష్ నవరాత్రులలో డీజే సిస్టమ్‌లకు ఎలాంటి అనుమతి లేదని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలు, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే అభ్యంతరకర పోస్టుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాంటివి దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని, ప్రజాశాంతికి భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.అనంతరం రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్ మాట్లాడుతూ విగ్రహాల నిమజ్జనం సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ మత పెద్దలు మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని, శాంతియుత వాతావరణాన్ని కాపాడటానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఈ శాంతి కమిటీ సమావేశంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, క్యాతనపల్లి మునిసిపల్ కమిషనర్ గద్దె రాజు, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, ఏ.ఎస్.ఐ వెంకయ్య, హెడ్ కానిస్టేబుళ్ల జంగు, అంకయ్య, పోలీస్ సిబ్బంది, సభ్యులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఫీవర్ సర్వే



బోథ్, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)

బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి ఫీవర్ సర్వే పక్కాగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ సీజనల్ వ్యాధుల నివారణకు ఫీవర్ సర్వే ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా దోమలను అరికట్టే విధంగా ప్రతి ఒక్కరు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ క్రమంలోనే దోమల నివారణకు ఆంటీ లార్వా స్ప్రే ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్పి బి సాయి ప్రియ, ఏఎన్ఎంలు సవిత, కవిత, ఆశా కార్యకర్త కళావతి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలే ఎంతో మేలు

## -బోథ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి



బోథ్, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)

నాణ్యమైన విత్తనాలే రైతులకు ఎంతో మేలని మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో వివరాలను తెలుపుతూయాసంగి పంటకు సంబందించి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలన్న ఉద్దేశ్యం తో తెలంగాణ సీడ్స్ సంస్థ స్థానికంగా ఉన్న సీడ్స్ డీలర్ల వద్దకు శనగ విత్తనాలను సరఫరా చేస్తున్నారు అని పేర్కొన్నారు. కావున రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంచుకొని అధిక దిగుబడి పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ సీడ్స్ ఆఫీసర్ మహేష్, వ్యాపారులు పాల్గొన్నారు.

# ఎక్కడ దొంగలు అక్కడే గప్చుప్..?

- పోలీసుల తనిఖీల్లో వెలుగు చూసిన మెడికల్ అక్రమ రవాణా
- పోలీసుల సమాచారంతో రంగంలోకి డిఐ చందన
- మెడికల్ షాపులు మూసేసి పరారైన నిర్వాహకులు





చెన్నూరు ఆగస్టు 21(ప్రజాజ్యోతి)

అధికారుల తనిఖీలకు బెదిరిపోయి మెడికల్ షాపులకు తాళాలు వేసి పరారైన పలువురు మెడికల్ షాపుల నిర్వాహకుల తీరుపై స్థానికంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అంతరాష్ట్ర చెక్ పోస్టు వద్ద ఓ ఆర్ఎంపీ వైద్యుడు ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని మందులను తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించినట్లు కోటపల్లి సీఐ బన్సీలాల్ పేర్కొన్నారు. అనంతరం విషయాన్ని డ్రగ్ ఇన్స్పెక్టర్ చందనకు సమాచారం అందించగా, ఆమె పలు మెడికల్ షాపుల్లో తనిఖీలు నిర్వహించేందుకు గానూ చెన్నూరుకు వస్తున్న విషయాన్ని తెలుసుకున్న పలువురు మెడికల్ షాపు నిర్వాహకులు షాపులు మూసివేయడం స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత కొన్ని ఏళ్లుగా సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే పలు మెడికల్ షాప్ నిర్వాహకులు భారీ అక్రమాలకు పాల్పడుతున్నారని, మెడికల్ షాపుల్లో తనిఖీలు నిర్వహించేందుకు అధికారులు వస్తున్న క్రమంలో షాపుల నిర్వాహకులు ఇలా మూసివేస్తున్నారు అంటేనే మెడికల్ షాపుల్లో ఎంతటి అక్రమాలు జరుగుతున్నాయో తెలుస్తుందని, తప్పుడు పద్ధతిలో మందులు విక్రయిస్తూ, పక్క రాష్ట్రాలకు అక్రమంగా మందులు తరలిస్తున్న మెడికల్ షాప్ నిర్వాహకులను గుర్తించి అధికారులు ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకొని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా అధికారులు దృష్టి సారించాలని, స్థానికులు కోరుతున్నారు.

# పైనా పటారం లోనా లోటారం...!

ఆసిఫాబాద్, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి)

ఈ సంఘటన చూస్తుంటే ఇదే గుర్తుకు వస్తుంది. పైనా పటారం లోనా లోటారం అన్నవిందంగా ఉంది. ఈ ఈ ఘటన అదేంటో తెలుసుకుందాం! కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కంచుకోట కాలనీ అంగన్వాడి కేంద్రంలో పాడైపోయిన గుడ్లను పంపిణీ చేసిన అంగన్వాడీ టీచర్ అని, కంచుకోట కాలనీకి చెందిన కొండ. శశాంక్ ఆరోపించారు.గుడ్డు పైనుంచి బాగానే కనిపిస్తున్న లోపల అంతా పాడైపోయి దుర్గంధం వెదజల్లుతోందని, పొరపాటున ఆ గుడ్లను తమ పిల్లలు తింటే వారి ఆరోగ్య పరిస్థితి ఏంటి అని కంచుకోట కాలనీకి చెందిన కొండ. శశాంక్ ఆవేదన వ్యక్తం చేశాడు. గతంలో ఇలాంటి సంఘటన వాంకిడి మండలం జైత్పూరు గ్రామంలో జరిగిన విషయం తెలిసి కూడా అధికారులు గుడ్లు సరఫరా చేస్తున్న ఏజెన్సీ లపై చర్యలు తీసుకోలేకపోవడంతోనే ఇలాంటి పాడైపోయిన గుడ్లు పంపిణీ చేస్తున్నారని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు బాధ్యతతో చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.చిన్నారుల పిల్లల ఆరోగ్యం అంటే లెక్కలేకుండా పోతుందని,తల్లిదండ్రులు వాపోతున్నారు.



# ఫ్రస్టేషన్‌లో కేటీఆర్ పిచ్చి మాటలు

## ఇంట్లో పంచాయితీని బయట చూపిస్తున్నారు

## కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రులు సీతక్క, పొన్నం ఫైర్

బెల్లంపల్లి,

మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. ఇంట్లో జరిగే పంచాయితీ వల్ల ఆయన ఫ్రస్టేషన్‌ను బయట చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. థర్డ్ గ్రేడ్ ప్రభుత్వం అంటే ఏంటో కేటీఆర్ చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే కేటీఆర్ చేసిన అవినీతినా..? ఆయన అహంకారమా? అనేది చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే తమ ముఖ్యమంత్రినా? ప్రభుత్వమా? అంటూ కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ ది డర్టీ మైండ్ అని.. ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్‌కు ఇంట్లో పంచాయితీ తట్టుకోలేక డైవర్ట్ చేయడం కోసం పిచ్చి పిచ్చి కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్‌ను సొంత చెల్లినే వ్యతిరేకిస్తోందని.. దాంతో ఆయన మైండ్ కరాబైందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్-బీజేపీ రాజకీయం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. హెలికాప్టర్ వేసుకుని థర్డ్ ఫ్రంట్ అని తిరిగారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ దృష్టిలో ఫస్ట్ గ్రేడ్ అంటే ఏంటో? థర్డ్ గ్రేడ్ ఏంటో చెప్పాలన్నారు. కేటీఆర్ ముందు కవిత చేస్తున్న ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు సమాధానం చెప్పాలని చురకలంటించారు. బీఆర్ఎస్ పార్టీ బండారం సెప్టెంబర్ 9న బయట పడుతుందన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ దోస్తానా ఉందో లేదో ఆ రోజు తేలిపోతుందని వ్యాఖ్యానించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగు బిడ్డకు మద్దతుగా నిలబడతావా? లేదా? అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం అని మంత్రి ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ కృత్రిమ డ్రామాలు చేస్తున్నాయని విమర్శించారు. యూరియా ఇచ్చేది రాష్ట్రమా? కేంద్రమా? కేటీఆర్ చెప్పాలన్నారు. యూరియా ఎవరిస్తారో వారికే మద్దతు అంటే అర్థం ఏంటి? అని కేటీఆర్‌ను వారు ప్రశ్నించారు.